# ఓ దీపం వెలిగించు

కోట కృష్ణమూర్తి

టపాకాయల మోతతో నిద్ర మేల్కొన్నాడు రావు.

'ఈ రోజు దీపావళి కాబోలు —' మనస్సులో అనుకున్నాడు.

గుండె ఒక్కసారి పిండినట్లయ్యింది రావుకు.

బ్రష్‌మీద పేస్టు నింపి పిట్టగోడను సమీపించాడు.

ఇంటి వాళ్ళ నిర్మల, తమ్ముడు పోటీపడి మరీ కాలుస్తున్నారు టపాకాయలను.

ఒక్కసారిగా రావు వాళ్ళను 'టపాకాయలు కాల్చవ'ద్దని అరుద్దామనుకొన్నాడు.

ఆ అధికారం లేదని వాళ్ళని శాసించడానికి తనెవ్వరని అన్పించింది.

అలాంటి భావం కలిగినందుకు సిగ్గుపడ్డాడు.

రావు గుండె టక టకా కొట్టుకుంది.

రావు ఇంట్లోకి పరిగెత్తాడు.

గోడకువున్న ఫొటోవైపు కన్నార్పకుండా చూశాడు.

టేబుల్‌పైనున్న ఆల్బమ్ చేతిలోకి తీసుకున్నాడు.

యాంత్రికంగా పేజీలు ముందుకు కదులున్నాయి. ఆలోచనలు గతాన్ని నెమరువేయసాగాయి.

* * *

రంగు రంగుల దీపాలతో పెళ్ళి పందిరి వైభవంగా కళకళ లాడుతోంది.

నూతన వధూవరుల క్రొత్త పులకింత.

పెళ్ళికాని యువతీ యువకుల మూగసైగలు.

వయోవృద్ధుల చిన్ననాటి ముచ్చటలు తల్చుకుని ముసిముసి నవ్వులు.

పురోహితుల మంత్రాలు శ్రవణానందకరంగా తారస్థాయిలో పోటీపడి మరీ చదువుతున్నారు.

చెట్లనిండా ఫలవృక్షాలతో భారంగా తలలు వంచుకున్నట్లుగా సిగ్గు దొంతరలతో పెళ్ళికూతురు తట్టలో కూర్చుని వస్తుంది.

ఫ్లాష్ వెలిగింది.

తీయటి చూపులు కలుసుకున్నాయి.

తెరతీశారు.

తాళిబొట్టు కడుతూంటే విద్యుత్ ప్రవాహం మొదలయ్యింది ఇరువురిలో తలంబ్రాలు పోటీ పోటీలుగా పోసుకుంటూ —

చుట్టు ప్రక్కల వరసైన వాళ్ళు నుంచుని ఎవ్వరి తరఫువారు వాళ్ళని ప్రోత్సాహిస్తుంటే —

ఆనందంతో —

పెళ్ళికొడుకైన రావు, భార్యతో తీయగా ఏదో మాటాడాలనీ ఏదో చెప్పాలని చెప్ప లేక మూడురోజులు విరహ గీతాలతో, సిగ్గు దొంతరల మధ్య ఇరువురు కళ్ళతోనే

సమయం –

ఇద్దరి మధ్య ఎవ్వరూ లేరు.

మల్లెలు మత్తెక్కిస్తుంటే –

అగరు ధూపాలు వాసనలు వెదజల్లుతూంటే –

రావు చిరునవ్వు నవ్వాడు.

సిగ్గుతో తల వంచుకుంది పెళ్ళికూతురైన అన్నపూర్ణ.

సిగ్గును అవతలకు పారద్రోలి ఒకరినొకరు లతిలా పెనవేసుకున్నారు.

ఇక మాటలకు అంతులేదు——

తీయగా రోజులు గడుపుతున్నారు.

పండగలు పబ్బాలకు వెళ్తున్నారు –

దీపావళి అనగానే రావుకు భయం పట్టుకుంది

అంతవరకు దీపావళి రోజున బొలాల్లో వుంటున్నరావు అత్తవారింటికి వెళ్ళాల్సి వచ్చినందుకు బాధ పడ్డాడు——

రానని ఎంత చెప్పినా అర్థంచేసుకోకుండా అన్నపూర్ణ పట్టి పట్టింది. గదిలో ఒంటరిగా కూర్చున్నాడు రావు.

పిల్లలు హుషారుగా గంతులు వేస్తూ మధ్య మధ్య చిలిపి పోట్లాటలతో——

రావులో నవ్వు వచ్చినా వెంటనే సీరియస్ అయిపోయాడు

"ఎప్పుడో నరకుడు చచ్చిపోతే ఇప్పుడీ ఖర్చు దేనికి దండుగ" అనుకున్నాడు. గొప్పవారు గొప్పగా తగిలేస్తే పేదవారు తల్లి తండ్రుల్ని పీడిస్తే వాళ్ళు పైకి కనురుకున్నా మనస్సులో వ్యధ చెందుతూ నరకుడ్ని తిట్టుకుంటూ – ఆలోచనలు పూర్తికాక పూర్వమే అన్నపూర్ణ వచ్చింది. "అమావాశ్య చీకట్లను పారద్రోలే ఆ దీప వరుసలు చూడకుండా ఏమిటండీ ఆలోచనలు. పిల్లల్ని చూడండి ఎంత హుషారుగా వున్నారో! మీ కోసం నాన్న తోటాలు ధరిణీలు, శేర్లు తెచ్చారు. మీ మీద లడాయి కోసం అన్నయ్యలు ఎదురు చూస్తున్నారు."

"ఎంత ఆనందమో అంత విషాదం వుంది." అన్నాడు నీరసంగా రావు. ఎంతో ఉత్సాహంగా వచ్చిన అన్నపూర్ణ మోము చిన్నబోయింది.

"పూర్ణా నీ ఉత్సాహాన్ని ఆటంకపర్చానని భయపడవద్దు. నీకు తెలియదు పూర్ణా! ఈ దీపావళి నాకు కాళరాత్రి. నా చిన్నప్పుడు అందరికంటే ఎక్కువ ఆనందంగా వుండే రోజుల్లో ఓ దీపావళి మా వీధినంతా పొట్టన పెట్టుకుంది. మా కుటుంబం సర్వనాశనమైంది, అంతవరకూ కష్టమంటే ఎరుగని నేను పినతండ్రుల ఇండ్లలో పనికుర్రాడి కంటె ఎక్కువ తిట్లుతిని బ్రతకలేక చావలేక బ్రతికాను అదృష్టం కలిసివచ్చి చిన్న గుమాస్తా ఉద్యోగం లభించింది. పూర్వజన్మ సుకృతంవల్ల నీవంటి అర్ధాంగి దొరికింది."

"ఎప్పుడో చిన్నప్పుడు ఏదో జరిగిందని ........"

"తేలిగ్గా తీసెయ్యకు పూర్ణా! జీవితంలో మరుద్దామన్నా మరువలేము. తెల్సిందా! దయచేసి బలవంతం చేయకు."

"మీ కిష్టంలేకపోతే మానెయ్యండి. నే కాలుస్తాను మతాబులు. మీరు చూద్దురుగాని రండి. ప్లీజ్."

* * *

రావులో కన్నీరు వచ్చింది. ఆ పూర్ణ లేదుగాని మాటలు అవి శాశ్వతంగా నిల్చిపోయాయి.

"ఏమండి రావుగారు పండగపూట ఏంటా కన్నీరు అంటూ వచ్చింది నిర్మల.

"నే నేం ఏడ్వటంలేదు నిర్మలా!" కంఠంలో వణుకును అనుచుకుంటూ.

"ఎందుకండీ పచ్చి అబద్ధాలు. అరగంట నుంచీ చూస్తున్నాను. మీకు భంగం కల్గించటం ఇష్టంలేక నుంచున్నాను. కాఫీ చల్లారి పోయింది. ఉండండి మళ్ళీ తెస్తాను."

బాణంలా మూసుకుపోయింది.

'ఛ! నేను పడేబాధ నాలో వుంచుకోలేక పదిమందిని బాధపెడ్తున్నాను. మనస్సులో నొచ్చుకున్నాడు రావు.

ఇంతలో నిర్మల వస్తూ "మీరీపూట మా యింటికి భోజనానికి రావాలి! మీ కోసం రెండుసార్లు నాన్న వచ్చారు. మీరు ఏదో ఆలోచిస్తున్నారు. మీరు ఏట్టి సందేహం లేకుండా రావాలి ఈ రోజు ఆనందంగా దీపావళి పండుగ చేసుకుందాం" అంది.

రావు విసుగ్గా "దీపావళి పేరెత్తకు నిర్మల" అన్నాడు.

ఒక్కసారిగా కలిగిన హఠాత్పరిణామానికి నిర్మల ఆశ్చర్యపోయింది.

రావు నొచ్చుకుంటూ "అపార్థం చేసుకోకు. యీ దీపావళి అంటే నాకు భయం" అన్నాడు.

భోజనాల దగ్గర నిర్మల అంది. "నాన్నా! రావుగారికి మతాబులంటే భయం. అస్సలు దీపావళి పండుగ ఇష్టంలేదట — రేపు పెళ్ళి చేసుకుని డజనుమంది పిల్లల్ని కంటేనే గాని దీపావళి సత్తువ తెలియదు."

"నిర్మలా! ఏమిటా మాటలు. ఒక్కొక్కరికి ఒక్కొక్కటి ఇష్టం. అలా అనకూడదు." తండ్రి నెమ్మదిగా చెప్పాడు.

"ఫర్లేదు లెండి. ఏదో చిన్నతనం చిన్న పిల్ల. తెలియక అంది. అసలు సంగతి తెలియక అలా అంది."

"ఏమండీ రావుగారు ఎన్నాళ్ళనుంచో

## "నిత్య జీవనానికి క్యూ"

[బాలల దినోత్సవము సందర్భములో వెల్లటూరులో 9-11-74 న నవరంగ్ చిత్రకళా నికేతన్ వారు నిర్వహించిన స్పాట్ డ్రాయింగ్ పోటీలో ప్రథమబహుమతి పొందిన చిత్రం.]



చిత్రం: యస్. కృష్ణవేణి (12 సం॥)

అడగాలని వుంది. మీరెప్పుడు పరధ్యానంగా వుంటారు. మీ వాళ్ళు -" చనువుగా అడిగింది నిర్మల తల్లి.

"భోజనాల దగ్గరేనా నీ ధర్మ సందేహాలు? తీరిగ్గా కూర్చున్నప్పుడు అడగ వచ్చులే!" నిర్మల తండ్రి భార్యను హెచ్చరిస్తూ అన్నాడు

ఎంతో ఆనందంగా వుండే వాతావరణం ఒక్కసారి సీరియస్ అయింది.

ఎవరికి వారే భోజనం పూర్తి అయ్యిందనిపించుకున్నారు.

రావు వక్కపొడి తీసుకుని వెళ్ళొస్తానని సెలవు తీసుకుని రూములో జొరపడ్డాడు. చేతికి దొరికిన పుస్తకం తీసుకుని పొలాల వైపు దారి తీశాడు. ఒంటరి తనం కోసం.

నవలలో మునిగిన రావు తలెత్తి చూసే సరికి ఆకాశాన్నంటు కోవడానికి తారాజువ్వలు పోటీగా పరిగెత్తుతున్నాయి.

రావులో వణుకు గతం గుర్తుకు వచ్చింది.

పట్నంలో అమావాశ్య చీకటిని పారద్రోల టానికా అన్నట్లు కాంతులతో నిండుగా వుంది.

రాత్రివరకు గడిపి నెమ్మదిగా పొలంలో గడిపి డబ్బుని బూడిద చేసింతర్వాత మరీ వచ్చాడు రూముకు.

ఒక్కరోజు కోసం -

తెల్లారితే మామూలు జీవనం.

నెమ్మదిగా రూము తలుపు తీయబోయి ఇంటివారి గుమ్మం వైపు చూశాడు.

ప్రొద్దున వున్న ఉత్సాహం లేదు మాటలు ఎక్కడా విన్పించటంలేదు.

రావులో కంగారు ప్రవేశించింది.

గుమ్మంలో నెమ్మదిగా అడుగు పెట్టాడు.

ప్రాణంలేని బొమ్మలా నిర్మల మంచం మీద పడుకుంది. గోడకు తగిలించిన చిత్రం వలె నిర్మల తమ్ముడు గోడ దగ్గరనుంచున్నాడు

తలవైపు తల్లి కూర్చుని కళ్ళు వత్తుకుంటోంది

తండ్రి ఏం మాట్లాడ లేక నోటికి గుడ్డ అడ్డం పెట్టుకున్నాడు.

భయంకరమైన వాతావరణాన్ని చూడ లేక చూశాడు.

చంద్ర బింబానికి నల్లటి గంతలు చుట్టి నట్లుగా నిర్మల కళ్ళ చుట్టూ బాండేజ.

అజంతా సుందరిలా వుండే నిర్మల కళ్ళు అందాన్ని మరుగు పరుస్తూ.... ఆతృతను అణుచుకో లేక రావు అడిగాడు "ఏమైందండీ!"

"ఏం చెప్పమంటావు బాబూ!" నిర్మల తండ్రి బావురు మన్నాడు.

రావుకు మనస్సులో చెప్పలేని భయం వెయసాగింది. నిర్మల తల్లి బిగ్గరగా ఏడుస్తోంది

"నువ్వూరుకో!" అనిచెప్పి "రావుగారు! అంతా మా కర్మండీ! ఎంతో ఆనందంగా వుండాల్సిన ఈ రోజు జీవితాలకి చెరగని మచ్చ. ఎదురింటి కుర్రాడు కొత్తరకం చిచ్చుబుడ్డి తయారు చేశాడుట

అందరం చూస్తున్నాం. మా దురదృష్టం కాదీ అది పేలి ఓ భాగం అమ్మాయి కళ్ళకు తగిలింది. కొందరికి చిన్న చిన్న దెబ్బలు తగిలాయి. డాక్టరు వచ్చారు. తెల్లారితేకాని ఏ విషయం చెప్పనన్నారు. అది గుడ్డిదైతే."

"ఊరుకోండి! మీరే అలా అంటే.... వాళ్ళకు ఎవరు ధైర్యం చెప్తారు?" అనేసి వెంటనే రూములోకి వెళ్ళిపోయాడు. రావు మనసు నిండా ఆవేదన, శరీరంలోని నరాలన్నీ బిగిసిపోయినట్లయినాయి. విపరీతమైన చలి, వణుకు వచ్చాయి.

కళ్ళు మూతలు పడ్డాయి.

* * *

రావు మంచంమీద కదిలాడు.

"రావుగారు... రావుగారు...."

మూసుకుపోయిన కళ్ళను తెరవడానికి

ప్రయత్నం చేస్తూ "ఎవ్వరూ" అన్నాడు.

"మీకు మెలుకువ వచ్చింది కదా!"

"అసలు ఏమైంది" లేవడానికి ప్రయత్నం చేస్తూ లేవలేకపోయాడు.

"పండుకో బాబు మెలుకువ వచ్చింది కదా!"

రావు కళ్లు విప్పాడు.

నిర్మల, తండ్రి, తల్లి, తమ్ముడు కన్పించారు

రావు కంగారు పడ్డాడు.

గోడమైపున కాలెండరులో పది రోజుల నాటి తారీకే కన్పింపింది. ఏనాడో ఆగిపోయిన గడియారం కన్పించింది.

"భగవంతుడు మిమ్మల్ని చల్లగా చూశాడు. మీరేమైపోతారన్న భయం వేసింది."

"నిర్మలకు ఎలా వుందండీ!"

"మీరా రోజు నుంచీ మూసిన కన్ను తెరవలేదు. డాక్టరును తీసుకువచ్చాం. జ్వర తీవ్రతతో మీరేదో కలవరిస్తున్నారు. మీవాళ్ళ అడ్రసు ఏదీ దొరకలేదు. భయం వేసింది."

"నిర్మలకళ్ళు వచ్చాయా!" కొట్టొచ్చిన ఆతృతతో అడిగాడు.

సమాధానం చెప్పలేదు ఎవ్వరూ!

అనుమానం వచ్చింది రావుకు

"నా కళ్ళకేమండీ! చాలా బాగున్నాయి. ఏదో చిన్న దెబ్బ తగిలితే మీరు ఇంత హడావిడి చేశారు." నవ్వలేక నవ్వు నవ్వింది నిర్మల.

"మీ కళ్ళు నిజంగా బాగున్నాయా! నిజం చెప్పండి! అబద్ధాలు ఆడరాదు."

అందరూ తలలు వంచుకున్నారు.

ప్చ్! నా వంటివాడు ఎక్కడా వుండడు. యీ దీపావళి నన్ను వెంటాడుతోంది. ఎక్కడికి వెళ్ళినా...."

"ఇప్పుడవన్నీ ఎందుకండీ! మీరు

# దీక్ష

**— అవనిగడ్డ సూర్యప్రకాష్**

సత్యమూ శౌచమూ న్యాయమూ ధర్మమూ
దేశమంతా నిండీ పరిఢవిల్లంగా
ప్రతి మనిషీ ఒక దీపకళికయై సాగాలి
ప్రగతిమార్గం పట్టి జాతి మనుగడే మారాలి!
॥ప్రతి మనిషి॥

బిర బిరా సాగేటి కృష్ణమ్మ వోలె
గల గలా పారేటి గౌతమ్మ వోలె
అడుగడుగునా సింహనాదాలతో
ఉరకాలి ముందుకు పరవళ్లు త్రొక్కుచు —
॥ప్రతి మనిషి॥

చుక్కలే నేలకు తెగి రాలిపోగా
నారసింహుని ఉగ్రరూపమ్ము దాల్చి
మొక్కవోనీ దీక్ష కత్తిమొన కాగా
ఒక్కొక్కరూ ఒక్క అభ్యుదయగాముడై —
॥ప్రతి మనిషి॥

అధికార మదమత్త దుర్మార్గులను అణచి
అవకాశవాదుల ఆయు వొదిలించి
చైతన్యదీప్తినీ వెలిగించి మనము
స్వేచ్ఛా సమీరాల వెదజల్లుదాము —
॥ప్రతి మనిషి॥

నీరసంగా వున్నారు. బాగా రెస్టు తీసుకోండి. మీరు ఎక్కడికి వెళ్ళకండి. మీరు మా యింట్లోనే...." రావు ఎంతో నొచ్చుకున్నాడు.

వాళ్ళ బలవంతంమీద ఇంత చారు అన్నం తిన్నానని పించుకున్నాడు. పిట్ట గోడ దగ్గర

కుర్చీలో కూర్చుని సిగరెట్ కాలుస్తూ పరధ్యానంగా వున్నాడు రావు.

ఏడుస్తుంటూ నిర్మల ... పరిగెత్తి కాళ్ళకు తగిలి ముందుకు ... పోయి నిలబడింది పిట్టగోడ ఆనగా

రావు దగ్గరగా ... ! ఎంత పని చేశావు ఆ గోడ వుండబట్టి ..."

"మరేం అవదులెండి; ప్రాణం పోలేదుగా"

"ఏమిటా మాటలు అంత వైరాగ్యం పనికిరాదు. మంచి డాక్టర్లు ఉన్నారు. అంతగా అవుతే ఫారిన్ వెళ్ళవచ్చు"

"నిర్మలా కుర్చీలో కూర్చో!" కుర్చీ దగ్గరకు తీసుకెళ్ళాడు.

"రావుగారూ! మిమ్మల్ని ఒక్కమాట అడగనా!"

"అడుగు!"

"నిజం చెప్తారా!"

"అబద్ధం ఆడటం జీవితంలో లేదు. నీవు అడగదల్చుకుంది నిర్భయంగా అడుగు"

"రోజు దీపావళి అంటే భయపడ్డారు. తరువాత కలలో దీపావళిని తిట్టారు. మీరు పూర్ణా! పూర్ణా! అంటూ కలవరించారు ఎవరు?"

"నిర్మలా! అడగకూడనిదే అడిగావు. గుండె జాగ్రత్తగా పట్టుకుని విను. మధ్యలో ప్రశ్నలు వెయ్యకు" ఒక్కక్షణం ఆగి సిగరెట్ అంటించుకుని రావు చెప్ప సాగాడు "దీపావళికి నాకు చుక్కెదురు. ఒక్కసారి చిన్నప్పుడు దీపావళి నా జీవితం మీద పెద్ద దెబ్బ తీసింది. మళ్ళీ ఆ గాయం మర్చిపోయే సమయంలో జీవితంలో ఏది జరగరానిదో అదే జరిగింది. పూర్ణకు నాకు పెళ్ళయి మూడు సంవత్సరాలైంది. మా ఆనందానికి చిహ్నంగా మా మధ్య బాబు వున్నాడు. ఆ రోజు దీపావళి. నేను భయపడుతూనే పూర్ణ ఆనందం భంగం చేయకుండా ఏవో కొన్ని మందులు తెచ్చాను. మొదట్నించీ ఇష్టం లేకపోయినా పూర్ణ ఆనందం కోసం ఇంట్లో వున్నాను బాబు హుషారుగా గంతులు వేస్తుంటే ఇద్దర్నీ ఫోటోలు ఎన్ని తీశానో; నాకు ఆనందంగా వుంది. కాని ఆ ఆనందం ఎక్కువసేపు లేదు. పొరపాటున నిర్మల బాబునెత్తుకుని మతాబు కాలుస్తుంటే ప్రక్కనున్న ప్రమిదలో వత్తి పూర్ణ కొంగుకు అంటుకొని క్షణాలమీద ఇద్దర్నీ అగ్నిదేముడు తనలోకి తీసుకుపోయాడు మళ్ళీ జీవితంలో ఒంటరితనం. అక్కడ వుండలేక ఇక్కడకు వచ్చాను. అదృష్టంవల్ల మీ మంచితనం వల్ల ఇక్కడ వున్నాను. కాని నా దురదృష్టం నన్ను వెంటాడుతోంది. ఏడుస్తున్నావా నిర్మలా!" అన్నాడు.

"విషాదం గాక ఆనంద భాష్పాలు రాల్చమంటారా!"

"మీ వెనుక ఇంత కష్టగాథ వుందని తెలియదు. నిజంగా నాకిప్పుడు ఎంతో తృప్తిగా వుందండీ! అటువంటి బాధాకరమైన దృశ్యాలను చూసి కలత చెందాల్సిన అవసరం లేకుండా దేముడు నన్ను గుడ్డిదాన్ని చేశాడు...." అంటూ వెక్కి వెక్కి ఏడ్చింది నిర్మల. రావు మెల్లగా నిర్మల దగ్గరకు వచ్చి తన చేతులతో ఆమె కళ్ళ వెంట రాలుతున్న అశ్రువులను తుడిచాడు. నిర్మల, రావు హృదయంపై వాలి పోయింది.

